సాక్షి పల్నాడు

బుధవారం, 29, జనవరి, 2025



బోల్తా కొట్టిన ఆటో

మంగళగిరి (తాడేపల్లి రూరల్) : మంగళగిరి జాతీయ రహదారి సర్వీస్‌రోడ్‌లో మంగళవారం ఆటో బోల్తా కొట్టింది. నలుగురికి గాయాలయ్యాయి.



ఈవీఎంల గిడ్డంగి తనిఖీ

లక్ష్మీపురం(గుంటూరు వెస్ట్): కలెక్టరేట్ ఆవరణలోని ఈవీఎంల గిడ్డంగిని కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి మంగళవారం తనిఖీ చేశారు. భద్రతను పరిశీలించారు.



ఉత్తమ డీఎం అవార్డు

మాచర్ల: మాచర్ల ఆర్టీసీ డిపో మేనేజర్ బత్తుల వీరాస్వామి ఉత్తమ అవార్డును కలెక్టర్ అరుణ్ బాబు నుంచి అందుకున్నారు. మంగళవారం వీరాస్వామిని పలువురు అభినందించారు.

న్యూస్‌రీల్

కేరళలో రిక్రూట్‌మెంట్ ర్యాలీ

గుంటూరు ఎడ్యుకేషన్: భారత వైమానిక రంగంలో ఎయిర్ మెన్ (మెడికల్ అసిస్టెంట్) ఉద్యోగాలకు కేరళ కొచ్చిలోని 14 ఎయిర్‌మెన్ ఎంపిక కేంద్రంలో రిక్రూట్‌మెంట్ ర్యాలీ జరగనున్నట్లు యువజన సర్వీసుల శాఖ కార్యాలయం మంగళవారం ఓ ప్రకటనలో తెలిపింది. ఇంటర్ బయాలజీ అర్హత కలిగిన అభ్యర్థులు ఫిబ్రవరి 1న, డిప్లొమా, బీఎస్సీ ఇన్ ఫార్మసీ అభ్యర్థులు ఫిబ్రవరి 4న ఉదయం 6 గంటలకు ఎంపిక కేంద్రంలో హాజరు కావాలని సూచించారు. ఇతర వివరాలకు ఎయిర్‌ఫోర్స్ వెబ్‌సైట్ ఎయిర్‌మెన్ సెలక్షన్. సీడాక్.ఇన్‌ను సందర్శించాలని సూచించింది.

మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీలు



లక్ష్మీపురం(గుంటూరు వెస్ట్): ఈ నెల 31 నుంచి ఫ్రిబవరి 2వ తేదీ వరకు కేరళలోని త్రిసూరులో జరిగే జాతీయ మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీలకు ఆంధ్రప్రదేశ్ నుంచి 105 మంది పాల్గొంటున్నారని ఏపీ మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు షేక్ లాల్ వజీర్ అన్నారు. మంగళవారం అసోసియేషన్ కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడారు. ఆర్గనైజర్ మాల కొండయ్య, లక్ష్మి, కిషోరి, జయమ్మ, ఉదయ్ హస్పిటల్ రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా పవన్ కుమార్



ఏఎన్‌యూ(గుంటూరు): విశాఖపట్నంలో ఈ నెల 24, 25, 26 తేదీల్లో జరిగిన ఏబీవీపీ 43వ రాష్ట్ర మహాసభల్లో గుంటూరు జిల్లా కన్వీనర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న మల్లవరపు పవన్‌ని రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా నియమించారు. ఈయన ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో విద్యనభ్యసిస్తున్నారు. గతంలో ఈయన యూనివర్సిటీ సోషల్ మీడియా కన్వీనర్‌గా, యూనివర్సిటీ ఇన్‌చార్జిగా, రాష్ట్ర కార్య సమితి సభ్యుడిగా , గుంటూరు జిల్లా కన్వీనర్‌గా పనిచేశారు.

వరల్డ్ తైక్వాండో రిఫరీగా వెంకటేశ్వరరావు



నిజాంపట్నం: ఈనెల 17 నుంచి 26వ తేదీ వరకు వరల్డ్ తైక్వాండో వారు ఇండియా తైక్వాండో ఆధ్వర్యంలో మహారాష్ట్ర పూణేలో నిర్వహించిన ఇంటర్నేషనల్ రిఫరీ కోర్స్‌లో ఆంధ్రప్రదేశ్ బాపట్ల జిల్లా రేపల్లెకు చెందిన రాష్ట్ర తైక్వాండో ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. అంతర్జాతీయ రెఫరీగా అర్హత సాధించారు. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అంతర్జాతీయ తైక్వాండో క్రీడాకారులను తయారు చేయటానికి అవకాశం లభించటం అదృష్టంగా పేర్కొన్నారు. నేటి వరకు వేలాది మంది క్రీడాకారులకు శిక్షణ ఇచ్చామని, తన వద్ద శిక్షణ పొందిన వారు జాతీయ స్థాయిలో పతకాలు సాధించారన్నారు.

యార్డుకు 1,20,808 మిర్చి బస్తాలు



కొరిటిపాడు(గుంటూరు): గుంటూరు మార్కెట్ యార్డుకు ఈ సీజన్‌లో అత్యధికంగా మంగళవారం 1,20,808 మిర్చి బస్తాలు రాగా, గత నిల్వలతో కలిపి ఈ-నామ్ విధానం ద్వారా 1,15,612 బస్తాలు అమ్మకాలు జరిగాయి. నాన్ ఏసీ కామన్ రకం 334, నంబర్-5, 273, 341, 4884, సూపర్-10 రకాల సగటు ధర రూ.7,500 నుంచి రూ.15,000 వరకు పలికింది. నాన్ ఏసీ ప్రత్యేక రకం తేజ, బాడిగ, దేవనూరు డీలక్స్ రకాల సగటు ధర రూ.7,000 నుంచి రూ.15,000 వరకు ధర లభించింది. ఏసీ కామన్ రకం రూ.8,000 నుంచి రూ.13,500 వరకు ధర పలికింది. ఏసీ ప్రత్యేక రకాలకు రూ.9,000 నుంచి రూ.14,000 వరకు ధర లభించింది. తాలు రకం మిర్చికి రూ.4,000 నుంచి రూ.11,500 వరకు ధర పలికింది.

నిరక్షరాస్యుల్లో ఉల్లాస్‌మే!

గ్రామీణ ప్రాంతాల్లో నిరక్షరాస్యులకు చదవడం, రాయడం నేర్పడంతోపాటు డిజిటల్ లావాదేవీలు అలవాటు చేసేందుకు తలపెట్టిన అండర్ స్టాండింగ్ ఆఫ్ లైఫ్ లాంగ్ లెర్నింగ్ ఫర్ ఆల్ ఇన్ సొసైటీ (ఉల్లాస్) కార్యక్రమం అమలుకు అంతా సిద్ధమైంది. స్వయం సహాయక సంఘాల్లోని మహిళలను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలన్నది ప్రధాన లక్ష్యం.

- అక్షర జ్ఞానం, దైనందిన ఆర్థిక పనులపై అవగాహన
- జిల్లాలో తొలి విడతగా 10,707 మంది మహిళలు గుర్తింపు
- 1,071 మంది బోధకులకు రెండు విడతల శిక్షణ పూర్తి



మహిళలకు బోధిస్తున్న వలంటీర్

సత్తెనపల్లి: న్యూ ఇండియా లిటరసీ ప్రోగ్రాం (ఎన్‌ఐఎల్‌పీ) కింద కేంద్ర ప్రభుత్వ సహకారంతో వయోజన విద్య, డీఆర్‌డీఏ సంయుక్తంగా ఐదేళ్లపాటు అమలు చేసే ఈ కార్యక్రమానికి సంబంధించి తొలి విడతగా జిల్లాలో 10,707 మంది మహిళలను గుర్తించారు. వీరందరినీ ఈ ఏడాది మార్చి 31వ తేదీలోగా అక్షరాస్యులను చేయాలన్నదే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంకల్పం. ఈ మేరకు 1,071 మంది బోధకులకు రెండు విడతల శిక్షణ పూర్తి చేశారు. దీని కోసం ప్రభుత్వం జిల్లాకు రూ. 4.28 లక్షలు విడుదల చేసింది.

సరళమైన బోధన ఇలా...

- క్రియాత్మక అక్షరాభ్యాసం: వయోజనులకు అక్షరాలు, పదాలు, వాక్యాలు నేర్పడం, చిన్నపాటి అంకెలపై ప్రాథమిక అవగాహన కలిగేలా శిక్షణ ఇస్తారు.
- ఆర్థిక అక్షరాభ్యాసం: ఆర్థిక ప్రణాళికను ప్రారంభించేందుకు పొదుపు అలవాట్లను పెంపొందించడం, చిన్నపాటి గుణకారాలు, కూడికలు, నగదు ఇచ్చిపుచ్చుకునే అంశాల్లో తీసుకోవలసిన జాగ్రత్తలపై దృశ్య మాధ్యమంలోనూ, ఇరుగుపొరుగు, ఆచార వ్యవహారాలు, ఆరోగ్యం, పిల్లల పెంపకం తదితర అంశాలపై అవగాహన కల్పిస్తారు.
- డిజిటల్ అక్షరాస్యత: చాలామందికి డిజిటల్ అక్షరాస్యతపై అవగాహన లేదు. వీటిని అధిగమించేందుకు బ్యాంకుల్లో ఆర్థిక లావాదేవీలు, వ్యాపార, వాణిజ్య, వర్తక సముదాయాల్లో నగదు చెల్లింపుల స్థానే ఫోన్ పే, గూగుల్ పే తదితర డిజిటల్ చెల్లింపులపై అవగాహన పాఠాలు చెబుతారు.

ఏ ఏ వర్గాల మహిళలకు...

యూ ట్యూబ్‌లోనూ వయోజనులను ఆకట్టుకునేలా సరళమైన భాషలో బోధన సాగిస్తారు. ఈ కార్యక్రమానికి కేంద్ర ప్రభుత్వం 60 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధులు కేటాయించాయి. 15 సంవత్సరాలు నిండి పాఠశాల విద్యను కోల్పోయిన బాలికలకు, అంగన్వాడీ కేంద్రాల్లో ఆయాలు, ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకంలో పనిచేస్తున్న హెల్పర్స్, వంట సిబ్బంది, ప్రభుత్వ పాఠశాలల్లో రాత్రి కాపలాదారు (నైట్ వాచ్‌మెన్), గ్రామ పంచాయతీలో పారిశుద్ధ్య కార్మికులు, స్వయం సహాయక సంఘాల్లో నిరక్షరాస్యులకు ఉల్లాస్ అమలు చేస్తారు.

ప్రత్యేక బృందాల పర్యవేక్షణ...

జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా రాష్ట్ర వయోజన విద్యాశాఖ ఈ కార్యక్రమం అమలు చేస్తోంది0. స్వయం సంఘాల వీవోఏలను వలంటీర్లుగా ఎంపిక చేసి ... వారి ద్వారా గ్రామాల్లో బోధన జరిగేలా చర్యలు తీసుకున్నారు. ఇప్పటికే మండలాల వారీగా వయోజన విద్య, ఏపీఎంల నేతృత్వంలో రిసోర్స్ పర్సన్లు వారికి శిక్షణ ఇచ్చారు. మండల స్థాయిలో ఐసీడీఎస్ సీడీపీఓలు, ఎంఈఓలు, డీఆర్‌డీఏ ఏపీఎం , సీసీలను పర్యవేక్షణకు నియమించారు.

ఎంతో ఉపయోగకరం



నిరక్షరాస్యులైన మహిళలకు ఉల్లాస్ ఎంతో ఉపయోగకరం. చదవడం, రాయడమే కాకుండా డిజిటల్ అక్షరాస్యతను నేర్పిస్తారు. మహిళలకు అవసరమైన అక్షర వెలుగు పుస్తకాలను మండలాలకు సరఫరా చేశాం. పది మంది నిరక్షరాస్యులకు ఒక వలంటీర్ చదువు చెప్పేందుకు శిక్షణ ఇచ్చాం. మొత్తం ప్రక్రియకు టీసీఎస్ సంస్థ సాంకేతిక సాయం అందిస్తోంది.

–జి. మల్లికార్జునరావు, వయోజన విద్య జిల్లా నోడల్ అధికారి, పల్నాడు



పిడుగురాళ్లలో రథాన్ని లాగుతున్న భక్తులు

వైభవంగా ప్రసన్నాంజనేయుడి రథోత్సవం

భారీ సంఖ్యలో భక్తులు హాజరు

పిడుగురాళ్ల : పిడుగురాళ్ల పట్టణంలో వేంచేసి ఉన్న ప్రసన్నాంజనేయ స్వామి రథోత్సవం మంగళవారం వైభవంగా జరిగింది. రథాన్ని లాగేందుకు యువకులు విశేషంగా తరలివచ్చారు. కోరిన కోర్కెలు తీరుతాయనే నమ్మకంగా రథం లాగేందుకు పోటీ పడ్డారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం నుంచి వేడుక ప్రారంభమైంది. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు పూజలు నిర్వహించారు. భక్తులు 'జై వాయుపుత్ర.. భజేం వాయుపుత్ర.. జై శ్రీరాం' అంటూ నినాదాలతో ముందుకు సాగారు. పోలీస్‌స్టేషన్ మీదుగా ఐలాండ్‌సెంటర్, బ్యాంక్ సెంటర్, అడితిల సెంటర్ వరకు ఉత్సవం కొనసాగింది. అక్కడి నుంచి తిరిగి దేవాలయం వరకు రథోత్సవం నిర్వహించారు. భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. నిర్వాహకులు అన్నదానం చేశారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పట్టణ సీఐ శ్రీరాం వెంకట్రావ్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.



రథంలో కొలువుదీరిన సువర్చల , ప్రసన్నాంజనేయ స్వామి ఉత్సవ విగ్రహాలు

క్రీస్తు మార్గంలో సంతోషం

పెదకాకాని: క్రీస్తు మార్గంలో సంతోషం సిద్ధిస్తుందని బైబిల్ మిషన్ అధ్యక్షులు, మహోత్సవాల కన్వీనర్ రెవరెండ్ జె.శామ్యేల్ కిరణ్ అన్నారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఎదుట మహోత్సవాల ప్రాంగణంలో జరుగుతున్న బైబిల్ మిషన్ మహోత్సవాలు మంగళవారం మూడో రోజుకు చేరుకున్నాయి. మహోత్సవాల కన్వీనర్ రెవరెండ్ జె.శామ్యేల్ కిరణ్ వాక్యోపదేశం చేశారు. క్రీస్తు సందేశం అందించారు. బైబిల్ మిషన్ అధ్యక్షులు, పెదకాకాని స్వస్థిశాల నిర్వాహకులు రెవరెండ్ జె శామ్యూల్ కిరణ్ మహోత్సవాల నిర్వహణ బాధ్యతను చేపట్టి ఈ సంవత్సరానికి 25 సంవత్సరాలు పూర్తయ్యాయి. దీంతో రజిత వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ముందుగా కృష్ణాజిల్లా సంగీత బృందం భక్తి కీర్తనలు ఆలపించారు. బైబిల్ మిషన్ వైస్ ప్రెసిడెంట్ రెవరెండ్ పి.జాన్ దేవదాసు, జాయింట్ సెక్రటరీ రెవరెండ్ జె ఆగమనరావు వాక్యపరిచర్య చేశారు.

హోరాహోరీగా ఎద్దుల బల ప్రదర్శన

రెంటచింతల: స్థానిక కానుకమాత చర్చి 175 వజ్రోత్సవ తిరునాళ్ల మహోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం స్థానిక సెయింట్ జోసఫ్స్ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో నిర్వహించిన జాతీయ స్థాయి ఒంగోలు జాతి ఎద్దుల బలప్రదర్శన హోరాహోరీగా సాగింది. 2 పండ్ల సైజ్ విభాగంలో జరిగిన ఈ ప్రదర్శనలో సత్తెనపల్లి మండలం రామకృష్ణపురం గ్రామానికి చెందిన నల్లబోతు ప్రవీణ్ కుమార్, ప్రవల్లిక, బాపట్ల జిల్లా రేపల్లెకు చెందిన బోయిన నాగరాజు కంబైన్డ్ గిత్తలు 3,600 అడుగుల దూరం లాగి ప్రథమ బహుమతిగా రూ.30వేలు పొందాయి. పల్నాడు జిల్లా ముప్పాళ్ల మండలం మాదల గ్రామానికి చెందిన జువ్వాజి మేఘనాథ్ నాయుడు గిత్తలు 3,359.30 అడుగుల దూరం లాగి రెండవ బహుమతి రూ.25 వేలను దక్కించుకున్నాయి. గుంటూరు జిల్లా పెదకాకాని మండలం తక్కెళ్లపాడుకు చెందిన ఎం.నవీన్‌కుమార్, పల్నాడు జిల్లా ఈపూరు మండలం అంగలూరుకు చెందిన ఆర్.హరిబాబు కంబైన్డ్ గిత్తలు 3,300 అడుగుల దూరం లాగి 3వ బహుమతి రూ.20 వేలను కైవసం చేసుకున్నాయి. ప్రకాశం జిల్లా రాచర్ల మండలం ఆకవీడు గ్రామానికి చెందిన బి. విజయలక్ష్మినాయుడు గిత్తలు 3,251 అడుగుల దూరం లాగి 4వ బహుమతి రూ.16 వేలను దక్కించుకున్నాయి. నంద్యాల జిల్లా గడివేముల మండలం గడిగరేవులకు చెందిన పి. సంజయ్‌కుమార్ గిత్తలు 3,221.6 అడుగుల దూరం లాగి 5వ బహుమతి రూ. 13 వేలను గెలుచుకున్నాయి. ప్రకాశం జిల్లా గిద్దలూరు మండలం అక్కలరెడ్డిపల్లెకు చెందిన ఎం.నాగార్జున గిత్తలు 3,163 అడుగులు లాగి 6 వ బహుమతి రూ. 12 వేలను పొందాయి. పల్నాడు జిల్లా అచ్చంపేట మండలం వేల్పూరు గ్రామానికి చెందిన సీహెచ్ హేమంత్‌సాయికుమార్, పల్నాడు జిల్లా క్రోసూరు మండలం 88 తాళ్ళూరుకు చెందిన ఎం. ప్రవీణ్‌కుమార్ కంబైన్డ్ గిత్తలు 2,876.7 అడుగులతో 7వ బహుమతి రూ. 11 వేలను కైవసం చేసుకున్నాయి. ప్రకాశం జిల్లా బేస్తవారిపేట మండలం బసినపల్లె గ్రామానికి చెందిన వై. వెంకట చైతన్య కుమార్ గిత్తలు 2,688.1 అడుగులు లాగి 8 వ బహుమతి రూ. 10 వేలను దక్కించుకున్నాయి. ప్రకాశం జిల్లా రాచర్ల మండలం ఆకవీడు గ్రామానికి చెందిన బి. విజయలక్ష్మినాయుడు గిత్తలు 2,681.6 అడుగులు లాగి 9వ బహుమతి రూ. 9 వేలను గెలుచుకున్నాయి. ఈ బలప్రదర్శనలో మొత్తం 15 జతలు పాల్గొన్నాయి. మిగిలిన 6 జతలకు కూడ రూ. 3 వేల చొప్పున అందచేసినట్లు కమిటీ సభ్యులు వైఎల్ మర్రెడ్డి, ఆదూరి ఇన్నారెడ్డి, అల్లం ప్రతాప్‌రెడ్డి, గొంటు సుమంత్‌రెడ్డి, ఓ. ఇన్నారెడ్డి, బి.రామకృష్ణ, ఎం.రాజారెడ్డి, ఎం.చిన్న శౌర్రెడ్డి, కె.జోసఫ్‌రెడ్డి తెలిపారు.



విజేతలుగా నిలిచిన పల్నాడు, బాపట్ల జిల్లాల గిత్తలు

నమ్మకద్రోహి సీఎం చంద్రబాబు

- తక్షణమే రాజీనామా చేయాల్సిందే
- ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలి
- సామాజిక ఉద్యమ కార్యకర్త ఈదర గోపీచంద్



నరసరావుపేట: ఎన్నికల సందర్భంగా హామీలు మేనిఫెస్టోలో పొందుపర్చి ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేయలేనని చేతులెత్తేసిన నమ్మకద్రోహి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తక్షణం రాజీనామా చేయాలని సామాజిక ఉద్యమ కార్యకర్త, విశ్రాంత పత్రిక సంపాదకులు ఈదర గోపీచంద్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన మంగళవారం పత్రికలకు ప్రకటన విడుదల చేశారు. ఎలక్షన్ కమిషన్, రాష్ట్రపతి, కేంద్ర ప్రభుత్వం తక్షణం కూటమి ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలని, రాష్ట్రపతి పాలన విధించి, ఈవీఎంల ద్వారా కాకుండా బ్యాలెట్ పేపర్ ద్వారా ఎన్నికలను నిర్వహించాలని కోరారు. నాడు పిల్లనిచ్చిన మామనే నిర్దయగా, కుట్రపూరితంగా వెన్నుపోటు పొడిచిన బాబు నేడు తాజాగా ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు పొడిచాడన్నారు. గత ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయలేనని, పేదలకు సంక్షేమం ఇవ్వడం కన్నా, పెత్తందారుల రాజధాని అయిన అమరావతిని గ్రాఫిక్స్‌తో నిర్మించడమే తన ప్రధాన లక్ష్యమని ఏమాత్రం జంకు లేకుండా, బరితెగించి ప్రకటించి ఐదు కోట్ల ప్రజలకు వెన్నుపోటు పొడిచారని ఆయన మండిపడ్డారు. హామీల ఎగవేతనే కాక, రూ.15వేల కోట్ల మేరకు విద్యుత్ చార్జీలను పెంచారన్నారు. ప్రజలపై మరిన్ని భారాలు మోపుతానని కూడా ప్రకటించిన బాబును – కూటమిని ఇక ప్రజలు ఏమాత్రం క్షమించరన్నారు. ఇప్పటికైనా తన మనసులోని మాటను బయటపెట్టిన బాబు నైజాన్ని, ప్రజలు గ్రహించి, తమ డిమాండ్ల సాధన కోసం ఉద్యమించాలన్నారు. అందుకు వైఎస్సార్సీపీ సహా ఇతర ప్రతిపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు కలిసి ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టాలని ఆకాంక్షించారు. రాష్ట్రపతికి, సుప్రీంకోర్టుకు, న్యాయవాదులతో సహా ప్రజాస్వామ్య ప్రియులంతా ఫిర్యాదులు పంపి, చీటింగ్, నమ్మకద్రోహం కేసును బాబు ప్రభుత్వంపై పెట్టి అరెస్టు చేయమని కోరాలని గోపీచంద్ సూచించారు.

బైపాస్ రోడ్డు పనులు ప్రారంభం

- తొలి రోజు 9 కిలోమీటర్ల మేర మార్కింగ్ పూర్తి
- నేడు పూర్తి కానున్న ప్రక్రియ

నరసరావుపేట రూరల్: బైపాస్ రోడ్డు పనులు ఎట్టకేలకు ప్రారంభమయ్యాయి. చీరాల ఓడరేవు–నకరికల్లు జాతీయ రహదారి విస్తరణలో భాగంగా చేపడుతున్న నరసరావుపేట బైపాస్ రోడ్డు పనులు మంగళవారం ప్రారంభించారు. మండలంలోని రావిపాడు, గుంటగార్లపాడు, ఇస్సప్పాలెం, జొన్నలగడ్డ, కేసానుపల్లి గ్రామాల పరిధిలో 17 కిలోమీటర్ల మేర బైపాస్ రోడ్డును నిర్మించాల్సి ఉంది. ఆయా గ్రామాల పరిధిలోని భూములు కోల్పోతున్న రైతులు దీనిని వ్యతిరేకిస్తూ వస్తున్నారు. విలువైన భూములు బైపాస్‌రోడ్డుకు ఇచ్చేందుకు రైతులు అంగీకరించకపోవడంతో జిల్లా రెవెన్యూ అధికారులు పలు మార్లు వారితో సమావేశాలు నిర్వహించారు. అధికారుల ప్రతిపాదనలకు రైతులు వ్యతిరేకించారు. ఈ నేపథ్యంలో భారీగా పోలీసు బందోబస్తు మధ్య బైపాస్ రోడ్డు సర్వేను ప్రారంభించారు.

తొలిరోజు 60 శాతం పూర్తి

రావిపాడు – శాంతినగర్ మధ్య ప్రాంతం నుంచి సర్వేను ప్రారంభించారు. తహసీల్దార్ వేణుగోపాలరావు, హైవే అథారిటీ అధికారుల పర్యవేక్షణలో సర్వే జరిగింది. శాటిలైట్ ఆధారంగా మార్కింగ్ ఇచ్చే పనిని చేపట్టారు. పంట భూముల్లో బైపాస్ రోడ్డును నిర్మించే 45 మీటర్ల మేర మార్కింగ్ చేశారు. మూడు బృందాలు ఈ సర్వేలో పాల్గొన్నాయి. మొదటి రోజు జొన్నలగడ్డ బైపాస్ వరకు ప్రక్రియ పూర్తయింది. మొత్తం 17 కిలోమీటర్లలో తొలిరోజు 9 కిలోమీటర్ల మేర మార్కింగ్ పూర్తి చేశారు. శాటిలైట్ లింక్ అందని కారణంగా రావిపాడు పరిధిలో ఒక కిలోమీటరు, గుంటగార్లపాడులో కొంత మేరకు మార్కింగ్ ప్రక్రియ నిలిచిపోయింది. బుధవారం కేసానుపల్లి పరిధిలోని ఐదు కిలోమీటర్లతోపాటు రావిపాడు, గుంటగార్లపాడులో మిగిలిపోయిన మార్కింగ్‌ను పూర్తిచేయనున్నారు. రైతుల నుంచి వ్యతిరేకత కారణంగా భారీ పోలీసు బందోబస్తును సర్వే పనులకు ఏర్పాటు చేశారు.

తిరునాళ్ల ఏర్పాట్లపై నేడు సమీక్ష

నరసరావుపేట రూరల్: కోటప్పకొండ తిరునాళ్ల ఏర్పాట్లపై రెండవ సమీక్షా సమావేశం బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు ఆలయ ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు ఈవో డి.చంద్రశేఖరరావు తెలిపారు. జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి గొట్టిపాటి రవికుమార్, దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, దేవదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఓడరేవు వినయ్‌చంద్, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు, జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, ఎస్పీ కె.శ్రీనివాసరావులు పాల్గొంటారని పేర్కొన్నారు.

3న మున్సిపల్ వైస్ చైర్మన్ ఎన్నిక

పిడుగురాళ్ల : మున్సిపల్ వైస్ చైర్మన్ ఎన్నిక ఫిబ్రవరి 3వ తేదీన జరుగుతుందని కమిషనర్ పర్వతనేని శ్రీధర్ మంగళవారం విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ మేరకు సోమవారం నోటిఫికేషన్ విడుదల చేశారని చెప్పారు. మున్సిపల్ వైస్ చైర్మన్‌గా ఉన్న కొమ్ము ముక్కంటి 2024 మే 27వ తేదీన అనారోగ్యంతో మృతి చెందారు. అప్పటి నుంచి ఆ పదవి ఖాళీగా ఉంది. ఈ నెల 30వ తేదీలోపు కౌన్సిల్ సభ్యులకు వైస్ చైర్మన్ ఎన్నిక అజెండా కాపీని అందజేయనున్నట్లు ఆయన చెప్పారు. ఈ ఎన్నికకు పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ప్రత్యేక అధికారిగా వ్యవహరిస్తారని తెలిపారు.

సాగు నీటి కోసం రోడ్డెక్కిన అన్నదాతలు

అచ్చంపేట: నాగార్జునసాగర్ కెనాల్స్ నుంచి సాగునీరు రాకపోవడంతో రైతులు రోడ్డుపై బైటాయించి ధర్నాకు దిగిన ఘటన మండలంలోని జరిగింది. వేల్పూరు వద్ద ఆర్ అండ్ బీ రోడ్డుపక్కనే ఉన్న నాగార్జునసాగర్ కాలువ వద్ద మంగళవారం ఈ ధర్నా చోటుచేసుకుంది. సాగర్ కెనాల్స్ కింద సుమారు 100 ఎకరాలకుపైగా సాగు భూమి ఉంది. ఈ ఆయకట్టులో మిర్చి, పొగాకు, మొక్కజొన్న తదితర పంటలు వేశారు. పంట మరో నెల రోజులలో చేతి అందే పరిస్థితులున్నాయి. ఈ సమయంలోనే పంటలకు నీటి తడులు ఎక్కువగా పెట్టుకోవాలి. ఇలాంటి తరుణంలో నాగార్జునసాగర్ కెనాల్స్ నుంచి నీటిని వదలకపోవడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ రోడ్డుపై బైటాయించి తమ ఆవేదనను వెళ్లగక్కారు. వెంటనే సాగునీటిని వదలాలంటూ నినాదాలు చేశారు. గంటపాటు వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది. ఈ యేడాది పంటకాలం ప్రారంభంలో అధిక వర్షాల వల్ల పత్తి పంటను పూర్తిగా కోల్పోయామని, మిర్చికి తెగుళ్ల సోకడంతో దిగుబడులు గణనీయంగా తగ్గాయని చెప్పారు. మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్టు రెండవ పంటగా వేసుకున్న పొగాకు, మొక్కజొన్నలలకు కూడా నాగార్జున సాగర్ కెనాల్స్ ద్వారా సాగు నీరు వదలడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని వాపోయారు. పంటలకు ఈ సమయంలో సాగునీరు చాలా అవసరమని, లేకుంటే రూ.లక్షల పెట్టుబడులు పెట్టి వేసిన పంటలు ఎండిపోతాయని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి తరుణంలో తమకు దిక్కెవరంటూ మొర పెట్టుకున్నారు. సుమారు గంటపాటు సత్తెనపల్లి నుంచి అచ్చంపేట వచ్చే ఆర్టీసీ బస్సులు, ఇతర వాహనాలను ఎక్కడికక్కడ నిలిపివేశారు. ఇంతలో స్థానిక ప్రజా ప్రతినిధి ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్, జిల్లా ఉన్నతాధికారులతో ఫోన్‌లో మట్లాడారు. సాగునీటిని వదులుతామని అధికారులు హామీ ఇచ్చారని చెప్పడంతో రైతులు ధర్నా విరమించారు.

పొగాకు బ్యార్నీలో అగ్ని ప్రమాదం

రూ. 4 లక్షల మేరకు ఆస్తినష్టం


మంటలను ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

నూజెండ్ల (శావల్యాపురం): నూజెండ్ల మండలం పువ్వాడ పంచాయతీ కొత్తకొత్తపాలెం గ్రామంలో అగ్ని ప్రమాదంలో పొగాకు బ్యార్నీ దహనమైన ఘటన మంగళవారం చోటుచేసుకుంది. అగ్నిమాపక అధికారి నాగేశ్వరరావు తెలిపిన సమాచారం మేరకు .. గ్రామానికి చెందిన అనుమోలు రమణారెడ్డికి చెందిన పొగాకు బ్యార్నీలో పొగాకు కర్రలు కాలుతున్న గొట్టాలపై పడటంతో ఈ ప్రమాదం జరిగినట్లు తెలిపారు. బాధితుడు మాట్లాడుతూ సుమారు రూ. 4 లక్షల విలువైన కర్రలు, గొట్టాలు కాలి నష్టం వాటిల్లిందన్నారు. సకాలంలో అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను అదుపులోకి తేవటంతో పెను ప్రమాదం తప్పిందని గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు. అగ్నిమాపక సిబ్బంది ప్రభాకర్‌రెడ్డి, కోటేశ్వరరావు, రవికుమార్ బాషాలు మంటలు ఆర్పారు.

ప్రాథమికోన్నత బడుల రద్దు అశాస్త్రీయం

ఎస్టీయూ ఏపీ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు సుభాని



సత్తెనపల్లి: రోల్ హాజరు శాతాన్ని లెక్కకట్టి ప్రాథమికోన్నత పాఠశాలలను రద్దు చేయడం సరైన శాస్త్రీయ పద్ధతి కాదని ఎస్టీయూ ఏపీ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు ఎస్ఎం సుభాని అన్నారు. పల్నాడు జిల్లా సత్తెనపల్లిలో మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. పేద బాలలకు విద్య అందించే విషయంలో లాభనష్టాలు చూసుకోవడానికి ఇవి ప్రైవేటు పాఠశాలలు కావన్నారు. ప్రాథమిక, హైస్కూల్ విద్యకు వారధిగా వెనుకబడిన ప్రాంతాలలో ప్రాథమికోన్నత పాఠశాలలు ఉన్నాయన్నారు. వీటిని రద్దు చేయడం వల్ల రాబోయే రోజుల్లో గ్రామాల్లో డ్రాప్ అవుట్స్ పెరుగుతాయని, దీని ప్రభావం హైస్కూల్స్‌పై పడుతుందన్నారు. రాబోయే రోజుల్లో హైస్కూల్స్ కూడా మూతపడి విద్యావ్యవస్థ సమూలంగా దెబ్బతింటుందన్నారు. ఇటువంటి చర్యలు ఉపసంహరించుకోని పక్షంలో సమాజం, ఉపాధ్యాయ సంఘాల నుంచి పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చవి చూడవలసి ఉంటుందని హెచ్చరించారు.

13 మద్యం దుకాణాలకు దరఖాస్తుల ఆహ్వానం


మాట్లాడుతున్న ఈఎస్ మణికంఠ

నరసరావుపేట టౌన్: జిల్లాలో 13 మద్యం షాపులను గౌడ ఉప కులాలకు ప్రభుత్వం కేటాయించినట్లు నరసరావుపేట ఎక్సైజ్ సూపరింటెండెంట్ కె.మణికంఠ మంగళవారం తెలిపారు. కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. వీటిలో 9 దుకాణాలను గౌడ , నాలుగు దుకాణాలను గౌడ్ కమ్యూనిటీకి కేటాయించినట్లు పేర్కొన్నారు. ఫిబ్రవరి 5వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. 7వ తేదీ ఉదయం 10 గంటలకు పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు డ్రా తీస్తారని తెలిపారు. నరసరావుపేట మున్సిపాలిటీ పరిధిలో గౌడ్‌లకు ఒక షాప్ కేటాయించినట్లు నరసరావుపేట ప్రొహిబిషన్ ఎక్సైజ్ సీఐ సోమయ్య తెలిపారు. కార్యక్రమంలో ఎక్సైజ్ ఏఈఎస్ రవీంద్ర పాల్గొన్నారు.

సత్తెనపల్లి పరిధిలో...



సత్తెనపల్లి: ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ సత్తెనపల్లి సర్కిల్ పరిధిలో మూడు ప్రైవేట్ మద్యం దుకాణాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పి.విజయ్‌కుమార్ తెలిపారు. పట్టణంలోని స్టేషన్‌లో మంగళవారం గెజిట్ నోటిఫికేషన్ ముఖ్యాంశాలను ఆయన వెల్లడించారు. గీతకులాలకు చెందిన వారికి సత్తెనపల్లి మున్సిపాలిటీ, ముప్పాళ్ళ, రాజుపాలెం మండలాల్లో ఒక్కొక్కటి చొప్పున షాపులను ప్రభుత్వం కేటాయించిందన్నారు. వచ్చే నెల 5న సాయంత్రం 5 గంటల వరకు గౌడ ఉప కులానికి చెందిన వారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

పాడి పరిశ్రమ అభివృద్ధికి పథకాలు


లేగ దూడల ప్రదర్శనను తిలకిస్తున్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

నరసరావుపేట రూరల్: పాడి పరిశ్రమ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు తెలిపారు. మండలంలోని ములకలూరులో మంగళవారం ఏర్పాటు చేసిన పశు ఆరోగ్య శిబిరాన్ని కలెక్టర్ ప్రారంభించారు. లేగదూడల ప్రదర్శనను తిలకించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రవేశపెట్టిన మినీ గోకులాలు, బహుళ వార్షిక క్షేత్ర సాగు పథకాలపై అవగాహన పెంచుకోవాలని తెలిపారు. జిల్లా పశుసంవర్ధక అధికారి డాక్టర్ కె.కాంతారావు మాట్లాడుతూ .. ఆధునిక సాంకేతికతతో శాస్త్రీయ యాజమాన్య పద్ధతులను అవలంబించి పాలు, మాంసం, గుడ్లు, పశువులలో పునరుత్పత్తి పెంచుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో డీఎల్‌డీఏ ఉపసంచాలకులు డాక్టర్ బాలశంకర్, ప్రాంతీయ వైద్యశాల సహాయ సంచాలకులు కే రామచంద్రరావు, ఎంపీడీవో కేవీ కృష్ణకుమారి, పశువైద్యులు ఎం.అర్జునరావు, కళావతి, స్వర్ణలత, శ్రీధర్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, కె.శ్రీకాంత్, సర్పంచ్ మేరి రత్నకుమారిలు పాల్గొన్నారు.

పాడి పోషణతో రైతులకు లబ్ధి

పశర్లపాడు (రెంటచింతల): పాడి పోషణతో రైతు కుటుంబాలకు ఆర్థిక స్వావలంబన చేరూరుతుందని గురజాల సహాయ సంచాలకులు డా. టి. నాగమల్లేశ్వరరావు అన్నారు. మంగళవారం మండలంలోని పశర్లపాడు గ్రామంలో రాష్ట్రీయ గోకుల్ మిషన్ (ఆర్‌జీఎం)లో భాగంగా మేలుజాతి లేగదూడల ప్రదర్శన కార్యక్రమాన్ని, రాష్ట్ర పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో గ్రామాలలో నిర్వహిస్తున్న ఉచిత పశు ఆరోగ్య శిబిరాన్ని ఆయన మండల పశువైద్యాధికారి షేక్ బషీర్, గ్రామ పెద్దలతో కలిసి ప్రారంభించి మాట్లాడారు. పశుపోషకులు లేగ దూడలకు సరైన యాజమాన్య పద్ధతులు పాటించడం వలన వాటి మరణాల శాతం తగ్గించవచ్చన్నారు. శిబిరాలను పశుపోషకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మేలైన దూడల యజమానులకు బహుమతులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ పశువైద్యాధికారి డా. చలపతిరావు, తుమ్మకోట పశువైద్యాధికారి పి. మల్లారెడ్డి, గ్రామ పెద్దలు కావూరి నాగయ్య, నల్లబిరుదు నరసింహారావు, పశువైద్య సహాయకులు టి. బాబు, భాస్కర్, రమేష్‌నాయక్, కె. త్రివేణి, ఎ. కవిత, గోపాల మిత్రలు తదితరులు పాల్గొన్నారు.

జాబ్ మేళాలో 48 మందికి ఉద్యోగాలు


ఇంటర్వ్యూ నిర్వహిస్తున్న ఆయా సంస్థల హెచ్‌ఆర్ ప్రతినిధులు

నరసరావుపేట ఈస్ట్: జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్చేంజ్, సీడాప్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన జాబ్ మేళాలో 48 మంది ఉద్యోగాలకు ఎంపికైనట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఇ.తమ్మాజీరావు తెలిపారు. కలెక్టర్ కార్యాలయ ఆవరణలోని ఎస్‌పీసీ ట్రైనింగ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన మేళాకు 103 మంది హాజరు కాగా, వారిలో 48 మందికి వివిధ కంపెనీలు నియామక పత్రాలను అందించినట్లు వివరించారు. నైపుణ్యాలను పెంచుకున్నప్పుడే అవకాశాలు మెరుగు పడతాయని తెలిపారు. నైపుణ్యాభివృద్ధి సంస్థ అందుకు అవసరమైన శిక్షణ ఇస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్‌పీసీ ఎ.డి. నరసింహారావు, జిల్లా ప్లేస్‌మెంట్ అధికారి ఎం.రవీంద్రనాయక్, స్కిల్ హబ్ కోఆర్డినేటర్ ఎం.వీరాంజనేయులు, సీడాప్ పీఓ నాగుల్, ఇ.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

హైకోర్టు ఉత్తర్వులతో రీ పోస్టుమార్టం


గుంటూరు ఆనందపేటలో తవ్వుతున్న దృశ్యం

యడ్లపాడు/పట్నంబజారు (గుంటూరు ఈస్ట్): ఏడాదిన్నర కిందట ఖననం చేసిన మృతదేహాన్ని వెలికితీసి పోస్టుమార్టం నిర్వహించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. యడ్లపాడు మండలం కోట గ్రామానికి చెందిన మహమ్మద్ కరిముల్లా(50) ఏడాదిన్నర కిందట గ్రామంలోని బావిలో పడి మృతి చెందాడు. ఆస్తుల వివాదంలో తన తండ్రి మరణంపై కుమారుడు సాధిక్ అనుమానం వ్యక్తం చేశాడు. మత ఆచారం ప్రకారం శవ పంచనామాకు పెద్దలు అంగీకరించలేదు. దీంతో హైకోర్టును ఆశ్రయించాడు. కోర్టు ఉత్తర్వులతో మంగళవారం గుంటూరులోని శ్మశానంలో కరిముల్లా శవాన్ని వెలికితీసి శవపంచనామా నిర్వహించారు.

Union Bank of India

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అస్సెట్ రికవరీ బ్రాంచ్ (79170), విజయవాడ, చిరునామా : 4వ ఫ్లోర్, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ - 520001.
E-mail: arb.vijayawada@unionbankofindia.bank

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ.-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(6)ల నిబంధనలతో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం నోటీసు [illegible] తేది:14-02-2025న అమ్మకం [illegible]

ఇ-వేలం తేది&సమయం: 14-02-2025, మ॥ 12.00 గం॥ల నుండి సా॥ 05.00 గం॥ల వరకు
ధరావత్తు సమర్పించుటకు ఆఖరు తేది: ఇ-వేలం ప్రారంభానికి ముందు వరకు

ఋణగ్రహీతలు / హామీదారులు / సహ ఋణగ్రహీతలు, బకాయి మరియు రిజర్వు ధర, ధరావత్తు వివరములు దిగువ తెలుపబడినవి.

1. ఋణగ్రహీత కొ-ఆప్లికెంట్ మరియు హామీదారు: 1. శ్రీ కారుమూరి వెంకట కోటేశ్వరరావు (ఋణగ్రహీత), తండ్రి : [illegible], చిరునామా: డోర్ నెం.20-22-135, 1వ లైన్ పోస్టల్ కాలనీ, [illegible] అమరావతి రోడ్డు, గుంటూరు - 522002. 2. శ్రీ కారుమూరి వెంకట కోటేశ్వరరావు (తనఖాదారు), [illegible] గుంటూరు జిల్లా. 3. శ్రీ కారుమూరి వెంకట కోటేశ్వరరావు (ఋణగ్రహీత), [illegible] నాగార్జున సాగర్, [illegible] పల్నాడు జిల్లా - 522439. 4. శ్రీమతి కారుమూరి సుస్మిత (హామీదారు/సహ-దరఖాస్తుదారు), [illegible] డోర్ నెం.20-22-135, 1వ లైన్ పోస్టల్ కాలనీ, [illegible] అమరావతి రోడ్డు, గుంటూరు - 522002. 5. శ్రీమతి కారుమూరి సుస్మిత (హామీదారు/సహ-దరఖాస్తుదారు), [illegible] పల్నాడు జిల్లా - 522439.
బకాయి మొత్తం: తేది.31-08-2022 నాటికి రూ.54,26,495.95పై + [illegible]
[illegible]
Coordinates: 16.324801,80.454932 Sale Deed Vide Doc. No 1016/2019 dt.31-01-2019.
రిజర్వు ధర: రూ.48,38,000/-, ధరావత్తు: రూ.4,84,000/-, బిడ్ పెంపుదల: రూ.48,400/-

2. [illegible]
బకాయి మొత్తం: తేది.18-02-2022 నాటికి రూ.72,89,454/- + [illegible]
[illegible]
రిజర్వు ధర: రూ.33,60,000/-, ధరావత్తు: రూ.3,36,000/-, బిడ్ పెంపుదల: రూ.33,600/-
[illegible]
రిజర్వు ధర: రూ.25,35,000/-, ధరావత్తు: రూ.2,53,500/-, బిడ్ పెంపుదల: రూ.25,350/-

3. [illegible]
బకాయి మొత్తం: తేది.31-12-2024 నాటికి రూ.2,87,00,000/- + [illegible]
[illegible] Co-ordinate-16.356907,80.403508.
రిజర్వు ధర: రూ.72,30,000/-, ధరావత్తు: రూ.7,23,000/-, బిడ్ పెంపుదల: రూ.73,000/-
[illegible] Co-ordinate-16.359692,80.401860.
రిజర్వు ధర: రూ.52,24,000/-, ధరావత్తు: రూ.5,22,400/-, బిడ్ పెంపుదల: రూ.53,000/-

4. [illegible]
[illegible] Coordinates 16.323955, 80.441386.
రిజర్వు ధర: రూ.93,14,300/-, ధరావత్తు: రూ.9,32,000/-, బిడ్ పెంపుదల: రూ.93,200/-

5. [illegible]
బకాయి మొత్తం: తేది.31-12-2021 నాటికి రూ.24,18,793.08 పై + [illegible]
[illegible] (Coordinates:16.291775,80.269316).
రిజర్వు ధర: రూ.42,61,500/-, ధరావత్తు: రూ.4,27,000/-, బిడ్ పెంపుదల: రూ.42,700/-

6. ఋణగ్రహీత కొ-అప్లికెంట్ మరియు హామీదారు: 1. మెస్సర్స్ సాయి [illegible] మేనేజింగ్ పార్ట్‌నర్ : కంచర్ల రవి చంద్ర ఆంజనేయ వర ప్రసాద్, [illegible] గుంటూరు-522007. పార్ట్‌నర్స్: 2. శ్రీ కంచర్ల రవి [illegible] డో.నెం.3-20-40/7, పాత పట్టాభిపురం, పాత ఆర్‌టీఓ ఆఫీస్ దగ్గర, గుంటూరు-522006. 3. [illegible] 4. శ్రీ కంచర్ల రవి చంద్ర ఆంజనేయ వర ప్రసాద్ (కుమారుడు), డో.నెం.3-20-40/7, పాత పట్టాభిపురం, పాత ఆర్‌టీఓ ఆఫీస్ దగ్గర, గుంటూరు-522006. 5. శ్రీమతి కంచర్ల సావిత్రి (భార్య), డో.నెం.3-20-40/7, పాత పట్టాభిపురం, పాత ఆర్‌టీఓ ఆఫీస్ దగ్గర, గుంటూరు-522006. 6. శ్రీ కంచర్ల వెంకటేశ్వరరావు - ఎన్ఆర్ఐ (శ్రీ. బోసుకు POA) (కుమారుడు), డో.నెం.3-20-40/7, పాత పట్టాభిపురం, పాత ఆర్‌టీఓ ఆఫీస్ దగ్గర, గుంటూరు-522006. 7. శ్రీమతి కంచర్ల నాగరాణి శ్రీ (కుమార్తె), డో.నెం.3-20-40/7, పాత పట్టాభిపురం, పాత ఆర్‌టీఓ ఆఫీస్ దగ్గర, [illegible]
బకాయి మొత్తం: తేది.31-12-2024 నాటికి రూ.6,39,00,000/- + [illegible]
[illegible]
రిజర్వు ధర: రూ.95,32,000/-, ధరావత్తు: రూ.9,53,200/-, బిడ్ పెంపుదల: రూ.96,000/-
[illegible]
రిజర్వు ధర: రూ.94,36,000/-, ధరావత్తు: రూ.9,43,600/-, బిడ్ పెంపుదల: రూ.95,000/-
[illegible]
రిజర్వు ధర: రూ.1,70,69,000/-, ధరావత్తు: రూ.17,06,900/-, బిడ్ పెంపుదల: రూ.1,71,000/-

7. ఋణగ్రహీత కొ-అప్లికెంట్ మరియు హామీదారు: మెస్సర్స్ సాయి [illegible]
బకాయి మొత్తం: తేది.31-12-2024 నాటికి రూ.12,41,52,101/- + [illegible]
[illegible] Google Coordinates: 16.174638, 80.231713
రిజర్వు ధర: రూ.4,18,00,000/-, ధరావత్తు: రూ.42,00,000/-, బిడ్ పెంపుదల: రూ.4,20,000/-
[illegible] Google Coordinates: 16.096291,80.152093.
రిజర్వు ధర: రూ.1,77,00,000/-, ధరావత్తు: రూ.17,70,000/-, బిడ్ పెంపుదల: రూ.1,77,000/-
[illegible] Google Coordinates: 16.174638, 80.231713
రిజర్వు ధర: రూ.68,00,000/-, ధరావత్తు: రూ.7,00,000/-, బిడ్ పెంపుదల: రూ.70,000/-

8. ఋణగ్రహీత కొ-అప్లికెంట్ మరియు హామీదారు: [illegible]
బకాయి మొత్తం: తేది.31-12-2024 నాటికి రూ.14,58,16,490.75 పై + [illegible]
[illegible] Google Coordinates: 16.245215, 80.394468
రిజర్వు ధర: రూ.3,87,26,000/-, ధరావత్తు: రూ.38,72,600/-, బిడ్ పెంపుదల: రూ.3,87,260/-

వేలం అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కొరకు https://baanknet.com మరియు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్‌సైట్ www.unionbankofindia.co.in [illegible] Mail ID : arb.vijayawada@unionbankofindia.bank [illegible]

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)/రూల్ 9(1)ల ప్రకారం చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకం నోటీసు [illegible]

తేది : 24.01.2025 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం : విజయవాడ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, [illegible]